www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 17 అక్టోబర్ 2025
5



నేడు ప్రొద్దుటూరులో జాబ్‌మేళా

ప్రజాశక్తి-కడపఅర్బన్ : ఎపిఎస్ఎస్‌డిసి, జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 9 గంటలకు ప్రొద్దుటూరులోని శ్రీవెంకటేశ్వర డిగ్రీ కాలేజ్‌లో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎ.సురేష్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 19 ప్రముఖ కంపెనీలతో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆయా కంపెనీలలో వివిధ హోదాలలో పనిచేయుటకు పదవ తరగతి, ఇంటర్మీడియట్, ఐటిఐ, డిప్లమో, పీజీ చేసిన వారు అర్హులని పేర్కొన్నారు. 18 నుంచి 40 సంవత్సరాలు ఉన్న అభ్యర్థులు హాజరు కావాలని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.10 వేల నుంచి రూ.28 వేల వరకు హోదాను బట్టి ఉద్యోగం ఇస్తామని పేర్కొన్నారు. అభ్యర్థులు విద్యార్హతలకు సంభందించిన ధృవపత్రాలు, ఫొటోలు తీసుకునిరావలెనని తెలిపారు. ఆసక్తిగల మహిళా, పురుష అభ్యర్థులు ఉద్యోగమేళాలో పాల్గొని మీ అర్హతకు తగ్గ ప్రయివేట్ ఉద్యోగం పొందవచ్చని పేర్కొన్నారు.

ఎర్రచందనం అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడేనా?

- మూడేళ్ల వ్యవధిలో 36 కేసులు నమోదు
- ఈ ఏడాది ఫారెస్ట్ పరిధిలో ఐదు కేసులే!

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

జిల్లాలో ఎర్రచందనం అక్రమ రవాణాను అరికట్టడం సవాల్‌గా మారింది. జిల్లాలో ఫారెస్ట్, ఎర్రచందనం టాస్క్‌ఫోర్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సంయుక్తంగా ఎర్రచందనం అక్రమ రవాణా నిరోదంపై సీరియస్‌గా దృష్టి సారించాయి. ఫలితంగా 2023 నుంచి 2025 వరకు నమోదైన 36 కేసుల్లో 105 మంది స్మగ్లర్లను అరెస్టు చేయడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. జిల్లాలో ఒకప్పుడు ఎర్రచందనం స్మగ్లర్లకు అడ్డూఅదుపూ లేకుండా సా..గుతూ పోలీస్, ఫారెస్ట్, ఎర్రచందనం టాస్క్‌ఫోర్స్ బృందాలతో కూడిన జిల్లా అధికార యంత్రాంగాన్ని ముప్పుతిప్పలు పెట్టేది. మూడేళ్ల వ్యవధిలో ఎర్రచందనం స్మగ్లింగ్‌ను గణనీయంగా తగ్గుముఖం పట్టించడంలో జిల్లా అధికార యంత్రాంగం చేసిన కృషిపై సందేహాలు, సంశయాల మధ్య సంభ్రమాశ్చర్యాలతో కూడిన ఫలితాలను రాబట్టడం విస్మయాన్ని కలిగిస్తోంది.

కడప, చిత్తూరు, తిరుపతి జిల్లాల పరిధిలోని శేషాచల అటవీ పర్వత ప్రాంతంలో ఎర్రచందనం వృక్షసంపద విస్తరించి ఉంది. ఉమ్మడి కడప జిల్లా అటవీ శాఖ పరిధిలో మూడు లక్షల హెక్టార్ల విస్తీర్ణాన్ని కలిగి ఉంది. విభజిత కడప జిల్లాలో దశాబ్దాల తరబడి ఒంటిమిట్ట, చింతకొమ్మదిన్నె, ఖాజీపేట, మైదుకూరు, దువ్వూరు, పోరుమామిళ్ల మండల అటవీ ప్రాంతాల మీదుగా ఎర్రచందనం స్మగ్లింగ్ పెద్దఎత్తున సాగుతున్న సంగతి తెలిసిందే. ప్రభుత్వం ప్రపంచంలోనే అత్యంత అరుదైన ఎర్రచందనం వృక్ష సంపదను సంరక్షించుకోవడంలో భాగంగా జిల్లాలోని పోలీస్, ఫారెస్ట్, ఎర్రచందనం టాస్క్‌ఫోర్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులతో కూడిన అధికార యంత్రాంగాన్ని ఏర్పాటు చేసింది. మూడు శాఖలతో కూడిన అధికారులు దశాబ్దాల తరబడి ప్రత్యేకంగా నిఘా వేసి ఎర్రచందనం స్మగ్లర్ల అనుపానుపులు తెలుసుకుని సీరియస్‌గా దాడులు చేస్తున్నాయి. ఫలితంగా మూడేళ్ల వ్యవధిలో చేసిన దాడుల్లో పట్టుబడిన ఎర్రచందనం స్మగ్లర్లను అదుపులోకి తీసుకోవడం, ఎర్రచందనం దుంగలను, వాహనాలను సీజ్ చేస్తూ ముందుకు సాగుతున్న నేపథ్యం అందరికీ తెలిసిందే.

సంయుక్త నిఘా.. తగ్గిన స్మగ్లింగ్!

జిల్లాలోని ఎర్ర చందనం నిఘా బృందాలు నిరంతర దాడులు, కేసులు, అరెస్టుల పరంపరతో ముందుకు సాగుతున్నాయి. ఫలితంగా 2023 నుంచి 2025 వరకు మూడేళ్ల వ్యవధిలో 36 కేసులు నమోదు చేయడం, 19 వాహనాలు, 105 మంది స్మగ్లర్లను అదుపులోకి తీసుకోవడం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో నమోదైన 10 కేసుల్లో 23 మందిని అదుపులోకి తీసుకుంది. మూడు వాహనాలు, 192 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో నమోదైన 21 కేసుల్లో 71 మందిని అదుపులోకి తీసుకుని, 10 వాహనాలు, 299 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. 2025-26 ఆర్థిక సంవత్సరంలోని 10 నెలల వ్యవధిలో నమోదైన ఐదు కేసుల్లో 11 మంది స్మగ్లర్లను అదుపులోకి తీసుకుంది. మూడు వాహనాలు, 181 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుంది. రాజంపేట నియోజకవర్గ పరిధిలోని ఒంటిమిట్ట, బాకరాపేట ప్రాంతాల్లో రెండు దఫాలుగా సుమారు 8468 ఎర్రచందనం దుంగల చొప్పున స్వాధీనం చేసుకోవడం గమనార్హం.



చెన్నయ్ టు ఢిల్లీ

జిల్లాలోని ఎర్రచందనం బృందాల దాడుల్లో పట్టుబడిన వారిలో తమిళనాడుకు చెందిన స్మగ్లర్లు, కూలీలు అధికంగా ఉంటున్న సంగతి తెలిసిందే. తాజాగా పంజాబ్, మధ్యప్రదేశ్, కర్ణాటక, ఢిల్లీ వంటి రాష్ట్రాలకు చెందిన స్మగ్లర్లు ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. వీరిలో చాలా వరకు పూట గడవని వ్యక్తులే కార్మికులుగా వచ్చి పట్టుబడుతున్నట్లు అధికారులు గుర్తించడం గమనార్హం. వీరికి స్థానికంగా ఉంటున్న వ్యక్తులు ఆహారాన్ని అందించడానికి అటవీ విహారం ముసుగులో వచ్చి అందిస్తున్నట్లు తెలుస్తోంది.

నిరంతర పెట్రోలింగ్..పక్కా ప్లానింగ్

ఎర్రచందనం అక్రమ రవాణాను అరికట్టడానికి నిరంతరం నిఘా, నైట్ పెట్రోలింగ్, ఆధునికీకరించిన ఆత్మరక్షణ ఆయుధాలతో ముందుకెళ్తండడంతో స్మగ్లింగ్ తగ్గుముఖం పట్టినట్లు తెలుస్తోంది. అడవుల్లో ఏర్పాటు చేసిన బేస్ క్యాంపులు, ట్రెంచ్ సహాయంతో స్మగ్లింగ్ నిరోదానికి ఆయుధాలుగా వాడుతున్నట్లు తెలుస్తోంది. అవసరమైన సమయాల్లో పోలీస్, టాస్క్‌ఫోర్స్ సహాయం తీసుకోవడం ద్వారా గణనీయమైన ఫలితాలు సాధిస్తున్నట్లు అధికారులు పేర్కొంటుండడం గమనార్హం. పోలీసులు జిల్లాలోని దువ్వూరు మండలానికి చెందిన ఓ స్మగ్లర్‌పై పీడీ యాక్ట్ నమోదు చేశారు.

ముమ్మరంగా పెట్రోలింగ్

జిల్లాలో ఎర్రచందనం స్మగ్లింగ్‌ను నిరోధించడంలో భాగంగా నైట్ పెట్రోలింగ్ ముమ్మరం చేశాం. నిరంతర నిఘా వేయడం వల్ల లభించిన సమాచారం ఆధారంగా ప్లానింగ్ చేయడం వల్ల స్మగ్లింగ్‌కు ముకుతాడు వేయగలిగామని అనుకుంటున్నాం

- వినీత్‌కుమార్, డిఎఫ్ఒ, కడప.

నిరసనను అడ్డుకోవడం దుర్మార్గం

- సిపిఎం నగర కార్యదర్శి రామమోహన్

ప్రజాశక్తి-కడప అర్బన్

అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం నియంతృత్వ పోకడలను మానుకోకపోతే తగిన మూల్యం చెల్లించాల్సి ఉంటుందని సిపిఎం నగర కార్యదర్శి రామమోహన్ తీవ్రంగా హెచ్చరించారు. నగరంలో గురువారం ఐటిఐ సర్కిల్ వద్ద ఉన్న గాంధీ విగ్రహం ఎదుట సిపిఎం నేతలు నిరసనకు పిలుపునిచ్చారు. కార్యక్రమానికి పోలీసులు అనుమతి కోరినా ఇవ్వకుండా దుర్మార్గంగా వ్యవహరించడం సమంజసం కాదని తెలిపారు. ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుతంగా నిరసన కొనసాగిస్తామని చెప్పినా పోలీసులు అంగీకరించకుండా తమ పార్టీ జెండాలు, బ్యానర్‌ను లాక్కోవడం సరైనది కాదన్నారు. జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు అనుకూల పరిస్థితులు ఉన్నాయని అందుకే తమ పార్టీ నిరసనకు పిలుపునిచ్చిందన్నారు. కర్నూల్ పర్యటనకు వస్తున్న మోడీ 2014లో రాష్ట్ర విభజన సందర్భంగా కడప ఉక్కు ఫ్యాక్టరీని ఆరు నెలల్లో ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీని ఎందుకు అమలు చేయలేదో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 2018, ఫిబ్రవరి 28న కర్నూల్‌లో జరిగిన బిజెపి డిక్లరేషన్‌లో రాయలసీమకు రూ.20 వేల కోట్ల ప్యాకేజీ ప్రకటించాలని చేసిన డిమాండ్‌ను కూటమి నేతలు ఎందుకు అమలు చేయలేదో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. అటు కేంద్రంలోనూ, ఇటు రాష్ట్రంలోనూ కూటమి పార్టీలే అధికారంలో ఉన్నాయని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడడంలో టిడిపి, జనసేన బిజెపికి తొత్తులుగా మారాయని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరంకుశ విధానాల ద్వారా ప్రజా పోరాటాలను అణచివేయాలని చూడడం టిడిపి ఆధ్వర్యంలో అధికార పార్టీ మూర్ఖత్వానికి నిదర్శనమన్నారు. మోడీ కడపలో ప్రభుత్వ రంగంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని ప్రకటించాలని కోరారు. ఉక్కు పరిశ్రమకు రూ.20 వేల కోట్ల ప్యాకేజీని అమలు చేసేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రానున్న కాలంలో ఈ హామీల అమలు కోసం సిపిఎం ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీలను, ప్రజా సంఘాలను కలుపుకుని పెద్ద ఎత్తున పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు దస్తగిరిరెడ్డి, కామనూరు శ్రీనివాసులరెడ్డి, చంద్రారెడ్డి, రామకృష్ణారెడ్డి, రవి, నరసింహ, జార్జి, గోవిందు, తిమ్మయ్య, విజయ్,రఘు, ఉదయ్ పాల్గొన్నారు.



గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

'సాగునీటి కోసం పోరాటాలే శరణ్యం'



సుబ్బరాయుడు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-కడప అర్బన్

ప్రకృతి శాపానికి, పాలకుల నిర్లక్ష్యానికి నిత్య కరువులతో తల్లడిల్లుతున్న రాయలసీమ నీటి వెతలు తీరాలంటే కృష్ణా నదిజలాలు రాయలసీమకు మళ్లింపే ఏకైక శరణ్యమని పలువురు రైతు సంఘం నాయకులు అన్నారు. నీటిపారుదల శాఖ రిటైర్డ్ ఇంజినీర్ సుబ్బరాయుడు మృతికి గురువారం స్థానిక ఎద్దుల ఈశ్వర్‌రెడ్డి హాల్లో వామపక్ష పార్టీల రైతు సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గతంలో రాయలసీమ రైతాంగం పార్టీలకతీతంగా ప్రజా ఉద్యమం నిర్వహించిందన్నారు. ఉద్యమాల నేపథ్యంలో ఈ ప్రాంతం నుంచి నీటిపారుదల శాఖలో పనిచేస్తున్న ఇంజినీర్లలో ఎం.సుబ్బరాయుడు ఒకరన్నారు. సుబ్బరాయుడు నీటిపారుదల శాఖలో పనిచేస్తున్న సందర్భంలో నీటి లభ్యత, నీటి అవసరాలు అనే ఆలోచనతో నిరంతరం అధ్యయనం చేయడమే కాకుండా ఉద్యమకారులకు అవసరమైన సూచనలు సలహాలు ఇచ్చే వారన్నారు. సుబ్బరాయుడు ఆలోచన నుంచి పుట్టుకొచ్చిన తుంగభద్ర నదిపై గుండ్రేవుల ప్రాజెక్టు, వేదవతి నదిపై ఎత్తిపోతల ప్రాజెక్టు, కెసి కెనాల్ చివరి ఆయకట్టు స్థిరీకరణకు రాజోలి రిజర్వాయర్ వంటి ప్రాజెక్టులు నిర్మాణానికి నోచుకోకపోవడం విచారకరమన్నారు. గతంలో గాలేరు నగరి సుజల స్రవంతి ప్రాజెక్టు కుట్రలు కుతంత్రాల మధ్య నిర్మాణమే ప్రశ్నార్థకమైన సందర్భంలో శ్రీరాంరెడ్డి లాంటి నీటిపారుదల శాఖ నిపుణులు తిరిగి నిర్మాణానికి ప్రాణం పోశారన్నారు. ఉద్యోగ విరమణ పొందిన సుబ్బరాయుడు అనారోగ్యానికి గురై బయటికి తిరగలేని స్థితిలో కూడా రాయలసీమ ప్రాజెక్టులపై నిరంతరం ప్రభుత్వానికి నివేదించడం ఉద్యమకారులను తట్టి లేపడం రాయలసీమలో ప్రతి గ్రామానికి, తాగునీరు ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలన్న తన లక్ష్యం నెరవేరకుండానే భౌతికంగా దూరం కావడం రాయలసీమ రైతాంగానికి తీరని లోటన్నారు. సుబ్బరాయుడు స్ఫూర్తితో రాయలసీమ నీటి పార్దుల ప్రాజెక్టులు గాలేరు నగరి, హంద్రీనీవా, తెలుగు గంగ, రాజోలి, గుండ్రేవుల, వేదవతి పూర్తికై సమరశీల పోరాటాలు చేయడమే ఆయనకు ఘనమైన నివాళిని నేతలు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కెసి కెనాల్ ఆయకట్టుదారుల సంఘం మాజీ అధ్యక్షుడు దేవగుడి చంద్రమౌళీశ్వరరెడ్డి, ఎపి రైతు సంఘం (సిపిఐ) జిల్లా గౌరవాధ్యక్షుడు గాలి చంద్ర, అధ్యక్ష, కార్యదర్శులు ఎం.వి.సుబ్బారెడ్డి, పి.భాస్కర్, ఎపి రైతు సంఘం (సిపిఎం) జిల్లా కార్యదర్శి దస్తగిరిరెడ్డి, మండల నాయకులు భాస్కర్, వైసిపి రైతు విభాగం రూక అశోక్‌రెడ్డి, సిపిఐ నగర కార్యదర్శి ఎన్.వెంకట్ శివ పాల్గొన్నారు.

సుంకాల బెదిరింపులు ఆపాలి : సిపిఎం



పుస్తకం ఆవిష్కరిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-కడప అర్బన్

సామ్రాజ్యవాద సుంకాల బెదిరింపులు ఆపాలి, ట్రంప్ సుంకాల పర్యవసానాలు దేశానికి ఆర్థిక భారం పెంచిందని, చైనా రష్యా భారత్ పై 50 శాతం పైగా సుంకాలు వేసి వాణిజ్య యుద్ధం ప్రకటించిందని సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ విమర్శించారు. గురువారం సిపిఎం జిల్లా కార్యాలయంలో 'భారత్ పై అమెరికా సుంకాల భారం' అనే పుస్తకాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్, నగర కార్యదర్శి ఎ.రామ్మోహన్, జిల్లా కమిటీ సభ్యులు కె.శ్రీనివాసులురెడ్డి, పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు రామకృష్ణారెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ అమెరికా అధ్యక్షునిగా రెండవసారి ఎన్నికైన డోనాల్డ్ ట్రంప్ ప్రపంచం లోని పేద దేశాలపై, అభివృద్ధి చెందుతున్న దేశాలపై వాణిజ్య యుద్ధం ఏకపక్షంగా ప్రారంభించారని విమర్శించారు. 18 శాతం ఎగుమతులపై భారత్ చెల్లిస్తుండగా ఒకే మారు 50 శాతానికి పెంచారని పేర్కొన్నారు. దేశీయంగా వ్యవసాయ ఉత్పత్తులు, పాడి పరిశ్రమలు, కోళ్ల పరిశ్రమలు, పంటలు, రొయ్యలు చేపలు ఎగుమతులు, తోలు పరిశ్రమలు, టీ, కాఫీ, సుగంధ ద్రవ్యాలు, యంత్రాలు, ఆటో విడిభాగాలు, ఆర్గానిక్ రసాయనాలు, జీడిపప్పు, తివాచీ పరిశ్రమలపై అధిక సుఖాలు చెల్లించాల్సి వస్తుందని తెలిపారు. మోడీ ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్టుగా ఉలుకు పలుకు లేకుండా సామ్రాజ్యవాద దుష్టపన్నాగాలను ఎదుర్కోవడానికి సంసిద్ధం కాకుండా దేశ ప్రజలపై పెను భారాలు వేయటానికి సిద్ధపడుతోందని. దీన్ని దేశ ప్రజలందరూ ప్రతికటించాలని పిలుపునిచ్చారు.



ఎన్‌సిసి క్యాడెట్లతో అధికారి కెప్టెన్ నీలయ్య, ప్రిన్సిపల్ రవీంద్రనాథ్

నేడు ఆర్ట్స్ కళాశాలలో ఎన్‌సిసి ఎంపికలు

ప్రజాశక్తి - కడప

దేశభక్తి, క్రమశిక్షణ, త్రివిధ దళాలలో ఉద్యోగ అవకాశాలు కోసం ఎన్‌సిసి ఎంతగానో ఉపయోగపడుతుందని ప్రభుత్వ పురుషుల కళాశాల ఎన్‌సిసి అధికారి డాక్టర్ నీలయ్య, ప్రధాన ఆచార్యులు డాక్టర్ జి.రవీంద్రనాథ్ అన్నారు. గురువారం ఎన్‌సిసి క్యాడెట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శుక్రవారం 30 ఆంధ్రా బెటాలియన్ కమాండింగ్ అధికారి కల్నల్ సూర్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాలలో ఎన్‌సిసి ఎంపికలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. నాయకత్వ లక్షణాలు, మంచి శరీర సౌష్టవం, మరియు ఎటువంటి సమస్యలు ఎదురైనా ఎదుర్కొనే దృఢ సంకల్పం ఎన్‌సిసి ద్వారా అలబడతాయన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఎంపికలకు హాజరయ్యే విద్యార్థులు సంబంధిత ధ్రువపత్రాలతో శుక్రవారం ఉదయం 6 గంటలకు కళాశాల ఎన్‌సిసి అధికారులను సంప్రదించాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఎన్‌సిసి అధికారి లెఫ్టినెంట్ మహేష్ పాల్గొన్నారు.

23వ తేదీలోపు పత్రాలను సమర్పించాలి

ప్రజాశక్తి - కడప

డ్రైవింగ్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేయడానికి ఆసక్తి కల అభ్యర్థులు ఈ నెల 23వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు పత్రాలను, డిపిఆర్ కాపీలను, ఇతర అటాచ్‌మెంట్లను ఉప రవాణా కమిషనర్ గారి కార్యాలయంలో అందజేయాలని ఉప రవాణా కమిషనర్ ఎం.వీర్రాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజనలో భాగంగా జిల్లాలో గల యువకులకు నైపుణ్యాలతో కూడిన డ్రైవింగ్ స్కిల్స్ అభివృద్ధి చేయడంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయంతో డ్రైవింగ్ ట్రైనింగ్ సెంటర్లను ఏర్పాటు చేయడానికి నిర్ణయించిందన్నారు. ప్రతి 10 లక్షల జనాభాకు ఒక డ్రైవింగ్ ట్రైనింగ్ సెంటర్ చొప్పున మంజూరు చేసేందుకు నిర్ణయించిందని తెలిపారు. డ్రైవింగ్ ట్రైనింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు ఆసక్తి గల సంస్థ ఎన్‌జిఒ, ట్రస్ట్, కో-పరేటివ్ సొసైటీ, వాహన తయారీదారు, ఫర్మ్ అయి ఉండాలన్నారు. ఎన్‌జిఒ అయి ఉంటే తప్పనిసరిగా దర్పం పోర్టల్‌లో రిజిస్టర్ అయి ఉండాలన్నారు. మూడు సంవత్సరాల ఆడి రిపోర్ట్ లేదా టర్నోవర్ సర్టిఫికెట్ను అందించాలి అని తెలిపారు. స్వంతంగా, కనీసం 10 సంవత్సరాలు లీజు కలిగి ఉన్న రెండు ఎకరాల స్థలం, బిసిమ్యులేటర్, ట్రైనింగ్ వాహనాలు, వర్క్ షాప్, 2 క్లాస్ రూమ్స్, ఇంటర్నెట్ మొదలగు సదుపాయాలు ఉండాలని పేర్కొన్నారు. ఆసక్తి గల సంస్థలు పూర్తి వివరాలు కొరకు కేంద్ర రహదారులు, రవాణా శాఖ వెబ్‌సైట్‌లో నుండి పూర్తి వివరాలు పొందవచ్చునని తెలిపారు.

జాబ్‌మేళాలో 71 మందికి ఉద్యోగాలు

ప్రజాశక్తి-కడప అర్బన్: నగరంలోని ప్రభుత్వ పురుషుల కళాశాలలో గురువారం నిర్వహించిన జాబ్‌మేళాకు విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించింది. ఈ జాబ్‌మేళాకు 4 కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ రవీంద్రనాథ్ మాట్లాడుతూ కడప నోడల్ రిసోర్స్ సెంటర్‌కు సంబంధించిన కడప ప్రభుత్వ పురుషుల కళాశాల, వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు 94 మంది విద్యార్థులు రాత పరిక్ష, మౌకిక పరీక్షకు హాజరయ్యారని పేర్కొన్నారు. వీరిలో 71 మంది విద్యార్థులను వివిధ కంపెనీలకు ఎంపిక చేసుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో జెకెసి కో-ఆర్డినేటర్ సి.హెచ్.రాము, మెంటార్లు డాక్టర్ ఎన్.సారధి, సి.వి.రవీంద్రా రెడ్డి, హెచ్‌ఆర్‌లు పాల్గొన్నారు. విద్యార్థులను అధ్యాపక బృందం అభినందించారు.

ఆధునిక పద్ధతుల్లో అధిక దిగుబడులు

ప్రజాశక్తి-చింతకొమ్మదిన్నె: ఆధునిక సాంకేతిక పద్ధతులతో రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చని ఊటుకూరు కెవికె శాస్త్రవేత్త డాక్టర్ వి.శిల్పకళా అన్నారు. గురువారం మండలంలోని ఊటుకూరు కృషి విజ్ఞాన కేంద్రంలో జీవన ఎరువుల వాడకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు అధిక దిగుబడి కోసం విచక్షణ రహితంగా పురుగు మందులు, ఎరువుల వాడకం వలన నేల నిస్సారమై పోతోందని పేర్కొన్నారు. నీటి, పర్యావరణ కాలుష్యం జరిగి అనేక అనారోగ్యాలకు గురవుతున్నారని తెలిపారు. ప్రజలలో అవగాహన కల్పించడం కోసం ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వ విదాలయం వారం రోజుల పాటు జీవన వరువుల అవగాహన వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. రైతులు జీవన ఎరువుల వంటి ప్రత్నామ్యాయ మార్గాలపై దృష్టి పెట్టాలని చెప్పారు. ఉద్యాన శాస్త్రవేత్త మానస మాట్లాడుతూ జీవన ఎరువు వాడకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వాటి వాడకం వలన కలిగే ప్రయోజనాల గురించి తెలిపారు. కార్యక్రమంలో కెవికె పశువిజ్ఞాన శాస్త్రవేత్త డాక్టర్ ఐ.సురేష్ కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉత్తమ ప్రోగ్రాం ఆఫీసర్‌గా నాగరాజు

ప్రజాశక్తి-కడప: యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్ఎస్ఎస్ అవార్డు కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అంకాల నాగరాజు విశ్వవిద్యాలయ స్థాయి ఉత్తమ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్‌గా ఎంపికయ్యారు. విసి ప్రొఫెసర్ బెల్లంకొండ రాజశేఖర్ నాగరాజును ప్రశంసా పత్రం, మెమోంటో, శాలువాతో సన్మానించి సత్కరించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ పద్మ, యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్లు సి.వెంకట రామిరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, విశ్వవిద్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



నాగరాజుకు ప్రశంసా పత్రం అందజేస్తున్న విసి

ప్రయివేటు ఆస్పత్రులకు రిజిస్ట్రేషన్ తప్పనిసరి

ప్రజాశక్తి-కడప అర్బన్

ప్రయివేటు ఆస్పత్రులు తప్పక రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, అనుమతులు లేకుండా నడపకూడదని డిఎంహెచ్ఒ డాక్టర్ నాగరాజు తెలిపారు. గురువారం నగరంలోని పలు ప్రయివేటు ఆస్పత్రులను, స్కానింగ్ సెంటర్లలో తనిఖీ నిర్వహించారు. ఆస్పత్రులలో ధరల పట్టికను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆస్పత్రులలో ప్రజలకు మీరిచ్చే వైద్య సేవలు వివరించాలని, రుసుం చెల్లించిన వారికి రసీదు ఇవ్వవలయునని పేర్కొన్నారు. ఒపి, ఐపి మొదలగు రికార్డ్స్ మెయింటెనెన్స్ చేయాలని తెలిపారు. ప్రజల నుంచి ఫిర్యాదులు రాకుండాచూసుకోవాలని చెప్పారు. స్కానింగ్ సెంటర్లలో, స్కానింగ్ నిర్వహించిన ప్రతి ఒక్కరి సమాచారం ఫారం ఎఫ్ ద్వారా ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయాలని పేర్కొన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని, లింగ నిర్ధారణ పరీక్షలు చేసే వారిపై సమాచారం అందినచో పిసి, పిఎన్‌డిటి చట్టం ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.అనుమతులు లేకుండా నడపకూడదని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఖాజా, కుమారి పాల్గొన్నారు.

గొప్ప సాహిత్య సేవలందిస్తాం : విసి

ప్రజాశక్తి-కడప అర్బన్

సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం వేదికగా తెలుగు భాషా సాహిత్యాలను మరింత విస్తృతపరుస్తూ ఆ దిశగా గొప్ప సాహిత్య సేవలందిస్తామని యోగి వేమన విశ్వవిద్యాలయం విసి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ అన్నారు. గురువారం సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రాన్ని సందర్శించారు. బ్రౌన్ గ్రంథాలయం వెనుక నూతనంగా నిర్మిస్తున్న భవన నిర్మాణాలను పరిశీలించారు. నూతన భవనాన్ని త్వరలోనే పూర్తిచేస్తామన్నారు. బ్రౌన్ నివాసమున్న బంగళా, సమాధి చిత్రాలను పరిశీలించి బ్రౌన్ సాహితీ సేవలను, గ్రంథాలయ నిర్మాణానికి ఎవరెవరు ఎంత కృషిచేశారన్న అంశాలను తెలుసుకున్నారు. భాషా పరిశోధన కేంద్రంలో ఉన్న పుస్తకాలను, తాళపత్రగ్రంథాలను, హ్యాండ్‌మేడ్ పేపర్స్, తామ్రపత్రాన్ని, సిద్ధాంత గ్రంథాలను, బ్రౌన్ రచనలను పరిశీలించారు. గ్రంథాలయ నిర్వహణ, విధివిధానాలను తెలుసుకొని సాహిత్యపరంగా బ్రౌన్ కేంద్రాన్ని మరింత ఉన్నతికి తీసుకెళ్తామని తెలిపారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య పి.పద్మ, ఇంజినీరింగ్ విభాగం సిబ్బంది, కాంట్రాక్టర్ మోహన్‌రెడ్డి, నాగరాజు, సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సలహామండలి సభ్యులు జానమద్ది విజయభాస్కర్, సంచాలకులు ఆచార్య జి.పార్వతి, సహాయపరిశోధకులు డా.చింతకుంట శివారెడ్డి, డాక్టర్ భూతపురి గోపాలకృష్ణశాస్త్రి, గ్రంథాలయ సహాయకులు ఎన్.రమశ్‌రావు, జి.హరిభూషణరావు, జూనియర్ అసిస్టెంట్ ఆర్.వెంకటరమణ, సిబ్బంది రామాంజనేయులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయిలో 'బాల వికాస్'కు 26వ ర్యాంక్

ప్రజాశక్తి - కడప

కడప నగరంలోని బాల వికాస్ ఉన్నత పాఠశాలకు జాతీయ స్థాయిలో 26వ ర్యాంక్ వచ్చింది. ఎడ్యుకేషన్ వరల్డ్ ఇండియా వారు జాతీయ స్థాయిలో, అన్ని రాష్ట్రాలలో సర్వే నిర్వహించి విద్యా రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న విద్యా సంస్థలకు ర్యాంక్‌లతోపాటు న్యూ ఢిల్లీలోని ఏలూరు సిటీలోని పుల్మాన్ హోటల్‌లో మూడు రోజులపాటు అవార్డుల కార్యక్రమం నిర్వహించింది. అందులో చివరి రోజు గురువారం జాతీయ స్థాయి బడ్జెట్ పాఠశాలల కేటగిరీలో బాలవికాస ఉన్నత పాఠశాలకు కడప జిల్లా రెండవ ర్యాంక్, రాష్ట్ర స్థాయిలో ఐదవ ర్యాంక్ దక్కింది. జాతీయ స్థాయిలో 40 ర్యాంకులు ప్రకటించగా అందులో బాల వికాస్ ఉన్నత పాఠశాలకు 26వ ర్యాంక్ దక్కడం గర్వకారణంగా ఉందని స్కూల్ డైరెక్టర్ గంగయ్య, కరస్పాండెంట్ సుబ్బరాయుడు అన్నారు. ఇలాంటి అవార్డులు మా బాలవికాస్ ఉన్నత పాఠశాలకు రావడంలో కృషిచేసిన ఉపాధ్యాయ బృందానికి, సహకరించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు.



పుత్తాను కలిసిన టిడిపి మైనార్టీ నాయకులు

అధిష్టానం దృష్టికి మైనార్టీల సమస్యలు : 'పుత్తా'

ప్రజాశక్తి-కడప అర్బన్

మైనార్టీ నాయకులు ఎదుర్కొంటున్న సమస్యలను అధిష్టానం దృష్టికి తీసుకువెళ్తానని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి హామీ ఇచ్చారు. గురువారం నగరంలోని పెద్దదర్గాలో టిడిపి సీనియర్ నాయకులు మాబుల్లా ఆధ్వర్యంలో మైనార్టీ నాయకులు పెద్ద ఎత్తున 32 వాహనాలలో కమలాపురంలోని పుత్తా నరసింహారెడ్డి కార్యాలయానికి వెళ్లారు. ముందుగా పెద్దదర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాబుల్లా మాట్లాడుతూ నగరంలోని మైనార్టీ నాయకులు ప్రస్తుత టిడిపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే మాధవి తీరు పట్ల అసంతృప్తితో ఉన్నారని పేర్కొన్నారు. నగర కమిటీలో టిడిపికి చెందినవారు ఎవరూ లేరని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ కోసం ఆస్తులను, పోగొట్టుకున్న వారు అనేకమంది ఉన్నారని తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అధికారంలోకి వచ్చిన తర్వాత నిలబెట్టుకోలేదని చెప్పారు. వచ్చే కార్పొరేషన్ ఎన్నికల్లో మైనార్టీలకు 20 సీట్లు కేటాయించాలని, నామినేటెడ్ పోస్టులు ఇవ్వాలని పలుమార్లు శ్రీనివాసరెడ్డిని కోరామని పేర్కొన్నారు. మైనార్టీలకు గతంలో అమలవుతున్న పథకాలను పునఃప్రారంభించాలని కోరారు. హజ్‌హౌస్‌ను ఉపయోగంలోకి తేవాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ అపాయింట్మెంట్ తమకు ఇప్పించాలని కోరారు. వీటిపై స్పందించిన పుత్తా నరసింహారెడ్డి మైనార్టీల సమస్యలను సిఎం దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. కడప నియోజకవర్గ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్తానని చెప్పారు. రాజకీయ అంశాలను స్థానిక ఎమ్మెల్యే ద్వారానే పరిష్కరించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో 31, 32, 35, 37, 39వ డివిజన్ల ఇన్‌ఛార్జులు ఎజాజ్ అహ్మద్, వాహీద్, అష్రఫ్ అలీఖాన్, రఫీక్ ఖాన్, చాంద్‌బాషా, షామహమ్మద్, పెద్ద ఎత్తున మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

వైవీయూ విసిని కలిసిన ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రజాశక్తి-కడప అర్బన్: యోగి వేమన విశ్వవిద్యాలయం విసి బెల్లంకొండ రాజశేఖర్‌ను గురువారం ఎస్ఎఫ్ఐ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు పూల మొక్క అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రవి మాట్లాడుతూ యూనివర్సిటీ పరిధిలో ఉన్న కళాశాలలను అభివృద్ధి చేయాలని కోరారు. యూనివర్సిటీలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని మౌలిక సదుపాయాలు సమకూర్చాలని పేర్కొన్నారు. రాష్ట్రంలోనే అభివృద్ధి చెందిన యూనివర్సిటీ స్థానాలలో యోగి వేమన విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధి చేసే విధంగా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్షులు అఖిలేష్, నాయకులు నవీన్, దిలీప్, నాని పాల్గొన్నారు.

చెకుముకి టాలెంట్ టెస్ట్ పోస్టర్లు ఆవిష్కరణ

ప్రజాశక్తి-బద్వేలు: జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో 30 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న చెకుముకి టాలెంట్ టెస్ట్ (సైన్స్ సంబరాలు) పోస్టర్లను గురువారం అట్లూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అట్లూరు హైస్కూల్ ఇన్‌ఛార్జి హెచ్ఎం శ్రీదేవి, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని, జెవివి మండల కార్యదర్శి గౌరీ శంకర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నిర్వహించే చెకుముకి టాలెంట్ టెస్ట్‌ల ద్వారా విద్యార్థుల్లో సైన్స్ పట్ల అవగాహన పెంచుకోవడానికి ఉపయోగపడతాయన్నారు. 8, 9, 10వ తరగతుల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో విద్యాధర్, ఐవారప్ప, పాలకొండయ్య, చంద్రకళ, లక్ష్మీదేవి, వెంకట లక్ష్మమ్మ పాల్గొన్నారు.



డిటికి వినతిపత్రమిస్తున్న డివైఎఫ్ఐ నాయకులు

టపాసుల ధరలను నియంత్రించాలి

ప్రజాశక్తి - జమ్మలమడుగు

దీపావళి పండగ సందర్భంగా పట్టణంలో టపాసుల దుకాణాల యజమానులు అధిక ధరలకు అమ్ముతుండా ప్రభుత్వ నిబంధనల పాటించేలా చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరబాల శివకుమార్ కోరారు. ఆ మేరకు గురువారం రెవెన్యూ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ నరేంద్రకు వినతిపత్రమిచ్చారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ దీపావళి సందర్భంగా టపాసుల దుకాణాల యజమానులు ప్రజల సంతోషాన్ని వ్యాపారంగా చేసుకుంటూ పండుగ రోజు నిలువు దోపిడీ చేస్తున్నారని తెలిపారు. గతేడాది కూడా నిబంధనలు పాటించలేదన్నారు. ముఖ్యంగా అధిక రేట్లకు టపాసులు అమ్ముతూ కనీసం అమ్మిన సరుకుకు రిసిప్ట్ కూడా ఇవ్వకుండా జీరో బిజినెస్ చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలను, ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారని తెలిపారు. నాసిరకం, పాత స్టాక్ పెట్టుకుని విక్రయిస్తున్నారని తెలిపారు. డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు ఎల్లయ్య, నాయకులు కృష్ణారెడ్డి పాల్గొన్నారు.



ఎన్‌సిసి అధికారులతో విద్యార్థులు

హైస్కూల్‌కు ఎన్‌సిసి 'ఎ' సర్టిఫికెట్

ప్రజాశక్తి - చాపాడు (మైదుకూరు)

మైదుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్‌సిసి విద్యార్థులకు కమాండింగ్ ఆఫీసర్ ఎన్.సూర్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో 'ఎ' సర్టిఫికెట్ అందజేశారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ మూర్తి మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయి నుండి దేశభక్తిని, సేవా భావాన్ని పెంపొందించుకోవాలన్నారు. దేశ సేవ కోసం పాటుపడాలన్నారు. ఎన్‌సిసి విద్యార్థులు సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో లెఫ్టినెంట్ కల్నల్ లలిత్ బాబు, అసోసియేట్ ఆఫీసర్ మూడే శివకుమార్ నాయక్, పాఠశాల ఇన్‌ఛార్జి హెడ్ మాస్టర్ రాముడు, సీనియర్ ఉపాధ్యాయులు జి. రామమోహన్, జి.పద్మనాభయ్య, ఎ.శ్రీనివాసులు పాల్గొన్నారు.



ఉత్తమ ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అవార్డు అందుకుంటున్న పివి కృష్ణారెడ్డి

ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఎన్‌ఎస్‌ఎస్ అవార్డులు

ప్రజాశక్తి - చాపాడు

మైదుకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉత్తమ ఎన్‌ఎస్‌ఎస్ కళాశాలగా ఎంపికై ప్రతిష్ఠాత్మక అవార్డును అందుకుంది. యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించారు. విశ్వవిద్యాలయ స్థాయి ఎన్‌ఎస్‌ఎస్ అవార్డుల ప్రదానోత్సవంలో కళాశాల నుండి డాక్టర్ పి.వెంకటకృష్ణారెడ్డి ఉత్తమ ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అవార్డు అందుకున్నారు. వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ బెల్లంకొండ రాజశేఖర్, రిజిస్ట్రార్ డాక్టర్ పి.పద్మ, ఎన్‌ఎస్‌ఎస్ కో--ఆర్డినేటర్ ప్రొఫెసర్ వెంకట్రామిరెడ్డి, ప్రొఫెసర్ ఎ.మధుసూదన్ రెడ్డి, డాక్టర్ రాజగోపాల్‌రెడ్డి ఆ కళాశాల ప్రిన్సిపల్ పి.నారాయణ రెడ్డి, డాక్టర్ పి.వెంకట కృష్ణారెడ్డికి మెమెంటోలు, ప్రశంసాపత్రాలతో ఘనంగా సత్కరించారు.

నేడు బద్రిపల్లిలో దంత వైద్య శిబిరం

ప్రజాశక్తి - చాపాడు

బద్రిపల్లె గ్రామ సచివాలయంలో శుక్రవారం దంత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు కడప రిమ్స్ దంత వైద్యాధికారి శ్రీనివాసులు తెలిపారు. ప్రముఖ వైద్యులు దంత పరీక్షలు చేస్తారన్నారు. ఈ అవకాశాన్ని చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



మహిళలకు అవగాహన కల్పిస్తున్న షఫీ వున్నిసా

ఆడ, మగ ఇద్దరిని సమానంగా చూడాలి

ప్రజాశక్తి - వేంపల్లె

ఆడ, మగ ఇద్దరిని తల్లిదండ్రులు సమానంగా చూడాలని డిప్యూటీ హైల్త్ ఎడ్యుకేటర్ షఫీ ఉన్నిసా బేగం తెలిపారు. గురువారం మండలంలోని కత్తులూరు గ్రామ సచివాలయం పరిధిలోని ఎపి ఆర్ఎస్ఎం పాఠశాలలో, రాజీవ్ నగర్‌లో లింగ సమానత్వంపై విద్యార్థులకు అవగాహన సదస్సు కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడ, మగలో ఒకరు ఎక్కువ కాదు.. మరొకరు తక్కువ కాదన్నారు. సృష్టికి మూలం స్త్రీ మొదటి సంతానమన్నారు. కుటుంబ పెద్దల ఒత్తిడి వల్ల ఆడపిల్లలు వివక్షతకు గురవుతున్నారని తెలిపారు. బాలికల మనుగడే దేశ ప్రగతి అన్నారు. భ్రూణ హత్యలు చేయించిన వారిపై కేసులు నమోదు, జరిమానాలు విధిస్తారని హెచ్చరించారు. కార్యక్రమంలో సిహెచ్ఒ వెంకటరత్నం, ప్రిన్సిపల్ సుగుణమ్మ, సూపర్‌వైజర్ అంకయ్య, రమాదేవి, అరుణ, ఆరోగ్య కార్యకర్తలు స్వర్ణ, ఆశాలు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు : ఆడపిల్లకు స్వేచ్ఛాయుత జీవనాన్ని ఇవ్వడం మనందరి బాధ్యత అని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక డ్రైవర్ కొట్టాలలో గురువారం ఆడపిల్లను రక్షించండి క్యాంపెయిన్‌లో భాగంగా అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడపిల్లలు ఇంటికి దీపం, కంటికి రూపం, మమతకు అపురూపం, నిండు గుండెకు ఆడపిల్ల మణిదీపం అన్నారు. మగ బిడ్డతోపాటు ఆడబిడ్డను కూడా సమానంగా చూడాలని కోరారు. ఆడపిల్ల దేశానికి గర్వ కారణమన్నారు. కార్యక్రమంలో సిఒ నాగజ్యోతి, ఎఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అధికారి వెంకటేశ్వర్లు

మురికికూపాన్ని తలపిస్తున్న 13వ వార్డు

రోడ్లపై పారుతున్న మురుగు - దోమలు, దుర్వాసనతో అల్లాడుతున్న ప్రజలు



ప్రజాశక్తి - మైదుకూరు రూరల్)

మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు మురికికూపాన్ని తలపిస్తోంది. స్థానికులు దోమలు, రోగాలు, దుర్వాసనతో అల్లాడిపోతన్నారు. ప్రధాన రహదారిపై మురుగునీరు ప్రవహిస్తుండడంతో స్థానికులు ఆవేదన చెందుతున్నారు. పన్నులు సక్రమంగా వసూలు చేస్తున్న మున్సిపల్ అధికారులు ప్రజల సౌకర్యాల విషయంలో మొండివైఖరి అవలంభిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

మురుగు కాలువను తలపిస్తున్న ప్రధాన రహదారి

13వ వార్డులోని ప్రధాన రహదారి మురుగు కాలువను తలపిస్తోంది. సరైన డ్రెయినేజీ వ్యవస్థ లేకపోవడం, ఉన్న కాలువలు పూడికతో నిండిపోవడంతో మురుగునీరు నిరంతరం పొంగి వీధిలోకి ప్రవహిస్తోంది. కాలనీ వాసులు ఇంటి నుంచి బయటకు రావడానికి కూడా భయపడుతున్నారు. కాలువ నిండిపోయి, మురుగు రోడ్డు మీద నిలిచి ఉండడంతో నివాసులు ఆందోళన చెందుతున్నారు. వర్షాకాలం కాని సమయంలో కూడా పరిస్థితి దారుణంగా ఉంటుందని వాపోతున్నారు. నిరంతరం వెలువడుతున్న దుర్వాసనతో ఆ గాలి పీల్చలేకున్నామని ఆవేదన చెందుతున్నారు. శ్వాసకోశ సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొంటున్నారు.

అనారోగ్యాల బారిన ప్రజలు

రోడ్డుపై నిలిచిన మురుగు దోమలు, కీటకాలకు నిలయంగా మారింది. ప్రజలు డెంగీ, మలేరియా వంటి విష జ్వరాలు, చర్మవ్యాధుల బారినపడుతున్నారు. చిన్న పిల్లలు, వృద్ధుల పరిస్థితి మరీ దయనీయంగా మారింది. మురుగుతో నిత్యం అనారోగ్య సమస్యతో ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నామని వాపోతున్నారు. సమస్యను పలుమార్లు అధికారులకు విన్నవించినా తమ గోడు పట్టించుకోవడంలేదని తెలిపారు. మావి ప్రాణాలు కాదాని వారు ప్రశ్నిస్తున్నారు.

పన్ను వసూలులో వేగం, సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం

మున్సిపల్ అధికారులు పన్నులు సకాలంలో చెల్లించాలంటూ ప్రజలపై ఒత్తిడి తెస్తుంటారని, కనీస వసతులైన డ్రెయినేజీ మెరుగుదల, మురికినీటి తొలగింపు వంటి వాటిని మాత్రం పూర్తిగా విస్మరిస్తున్నారని వార్డు ప్రజలు ఆరోపిస్తున్నారు. పన్నులు సేకరించే మున్సిపా లిటీ.. వారికి కనీస సౌకర్యాలు కల్పించడంలో బాధ్యతారాహిత్యాన్ని ప్రద ర్శిస్తోందని విమర్శిస్తున్నారు. తాము ప్రతి నెల, ప్రతి ఏడాది పన్నులను కచ్చి తంగా చెల్లిస్తున్నామని, ఆ డబ్బులు వార్డు అభివృద్ధికి ఉపయోగించాలి కదాని ప్రశ్నిస్తున్నారు. అధికారుల మొండివైఖరిపై తీవ్రనిరసన వ్యక్తం చేస్తు న్నారు.

అధికారులు స్పందించాలి



13వ వార్డులో తిష్టవేసిన మురుగునీటి సమస్యపై మున్సిపల్ కమిషనర్, ఇతర ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలని, యుద్ధ ప్రాతిపదికన డ్రెయినేజీ కాలువల పూడిక తీసి, మురుగునీరు రోడ్డుపైకి రాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేప ట్టడానికి సిద్ధంగా ఉన్నామని వారు హెచ్చరించారు.

ప్రజా వైద్యం ప్రజల హక్కు : ఎంపీ




మాట్లాడుతున్న కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రయివేటీకరిస్తే వ్యతిరేకంగా వైసిపి చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం పులివెందులలో నిర్వహించారు. గురువారం పట్టణ పరిధిలోని వైసిపి ఆడిటోరియంలో పులివెందుల మున్సిపాలిటీతోపాటు పులివెందుల మండలం, లింగాల, సింహాద్రిపురం, తొండూరు మండలాల నుండి వేలాది మంది ప్రజలు, పార్టీ కార్యకర్తలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కడప ఎంపి వైఎస్ అవినాష్‌రెడ్డి, పార్టీ అధికార ప్రతినిధి ఎస్‌వి సతీష్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఉచిత వైద్యం అందించాలనే ఉద్దేశంతో గత ప్రభుత్వంలో మెడికల్ కాలేజీల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రయివేటీకరణ చేయడం వల్ల పేదలకు ఎంతో నష్టం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వైఎస్ మనోహర్ రెడ్డి, వైఎస్ మధుసూదన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చాపాడు (మైదుకూరు) : మెడికల్ కళాశాలలను ప్రయివేట్ సంస్థలకు అప్పజెప్పడాన్ని వ్యతిరేకించాలని మాజీ ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి పేర్కొన్నారు. మైదుకూరు వైసిపి కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడుతూ మెడికల్ కాలేజీలను ప్రయివేటీకరిస్తే విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరం అవుతుందని, ఈ విషయంలో ప్రతి ఒక్కరూ కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో 16 నెలల కూటమి పాలనలో రాష్ట్రానికి చేసింది శూన్యమన్నారు. టిడిపి వారికి దోచిపెట్టడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. జగన్ చేసిన పాలనతో పోల్చుకోవడానికి కూడా కూటమి ప్రభుత్వానికి అర్హత లేదన్నారు. తమ నాయకులకు దోచి పెట్టాలని చంద్రబాబు మెడికల్ కాలేజీలను ప్రయివేట్ పరం చేస్తున్నారన్నారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి పేదల కోసం ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకాన్ని చంద్రబాబు నిర్వీర్యం చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. మెడికల్ కళా శాలల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా వైసిపి కోటి సంతకాల సేకరణ చేస్తోం దన్నారు. ప్రజలు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వామ్యులు కావాలని ఆయన పిలుపునిచ్చారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి

రోడ్డు పనులు వేగవంతం చేయాలి



సిమెంట్ రోడ్డు పనులను పరిశీలిస్తున్న ఇఇ మాధవి, టిడిపి నేతలు

ప్రజాశక్తి - వేంపల్లె

వేంపల్లెలోని ప్రధాన రహదారిలో జరుగుతున్న రోడ్డు పనులను వేగవంతంగా చేపట్టాలని టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్‌రెడ్డి పేర్కొన్నారు. పులివెందుల రోడ్డులో జరుగుతున్న రోడ్డు పనులను గురువారం ఆర్అండ్‌బి ఈఈ మాధవి, రఘునాథ్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు పనులు జరగక ప్రజలు పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పనులు ప్రారంభించామన్నారు. గత వైసిపి ప్రభుత్వ నిర్వాకం వల్ల వేంపల్లె ప్రధాన రహదార్లులో రోడ్డు పనులు నిలిచిపోయినట్లు చెప్పారు. పులివెందుల ఇన్‌ఛార్జి బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి జోక్యం చేసుకొని మళ్లీ పనులు ప్రారంభించినట్లు తెలి పారు. సకాలంలో పనులు పూర్తవుతాయన్నారు. పనులు నాణ్యతతో చేప ట్టాలని ఈఈ మాధవి కాంట్రాక్టర్లకు సూచించారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, మైనార్టీ కన్వీనర్ తెలంగాణ వలి, పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్, టిఎన్ఎస్ఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు యాసిన్, తెలు గు యువత ఉపాధ్యక్షుడు గంగధర్‌రెడ్డి, తెలుగు రైతు జిల్లా అధ్యక్షుడు బాల స్వామిరెడ్డి, మహమ్మద్ ఇనాయతుల్లా, డక్కా రమేష్, వీరబద్ర, జబిబుల్లా బాలకృష్ణారెడ్డి, తక్కెల షరీఫ్, జనసేనా నాయకులు పాల్గొన్నారు.

అవసరం మేరకు డ్రిప్పు పరికరాలు సరఫరా

ప్రజాశక్తి - సింహాద్రిపురం

రైతుల అవసరాల మేరకు బిందు, తుంపర సేద్య పరికరాలను విరివిగా అందించనున్నట్లు ఎపి మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు(ఓఎస్‌డి) ప్రత్యేక అధికారి రమేష్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని సింహాద్రిపురంలో బిందు, తుంపర సేద్య పరికరాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీఎంఐపీ ఆధ్వర్యంలో పంపిణీ చేస్తున్న డ్రిప్పు పరికరాలు రైతులకు త్వరగా అందజేయాలని డీలర్లకు సూచించారు. ప్రభుత్వం జీఎస్టీ తగ్గించడం వల్ల ఖర్చు కూడా తగ్గుతుందన్నారు. రైతుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం డ్రిప్పు పరికరాలను విరివిగా సరఫరా చేయనుందన్నారు. ఏ సర్వేనెంబర్ పొలానికైతే డ్రిప్పునకు దరఖాస్తు చేశారో ఆ సర్వే నెంబర్‌లోనే తప్పనిసరిగా ఆ పరికరాలను అమర్చాలన్నారు. కొంతమంది అరటి, మొక్కజొన్న, టమోటా రైతులు డ్రిప్పు ఏర్పాటులో పివిసి పైపులను భూమిలో పూడ్చడం లేదన్నారు. డ్రిప్పు తీసుకున్న ప్రతి రైతు భూమిలో తప్పనిసరిగా పివిసి పైపులను ఏర్పాటు చేసుకోవాలన్నారు. దీనివల్ల ఎక్కువ కాలం మన్నిక వస్తాయని తెలిపారు. డ్రిప్పు సేద్య పరికరాలను రైతులు సద్వినియోగం చేసుకుని, మంచి దిగుబడులను సాధించాలని ఆయన కోరారు. ఐదు ఎకరాల లోపల ఉన్న ఎస్సీ, ఎస్టీ రైతులకు ఉచితంగా, పది ఎకరాల లోపల భూమి ఉన్న రైతులకు 90 శాతయం రాయితీతో డ్రిప్పు పరికరాలు ఇవ్వనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఎపిఎంఐపి ప్రాజెక్టు డైరెక్టర్ వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంఐఎఒ యేసునాథరెడ్డి పాల్గొన్నారు.



డ్రిప్పు పరికరాలను పరిశీలిస్తున్న ఎపిఎంఐసి ఒఎస్‌డి రమేష్



వేలం పాట నిర్వహిస్తున్న దేవాలయ అధికారులు

'గండి'కి రూ.2.30 లక్షలు ఆదాయం

'ప్రజాశక్తి - చక్రాయపేట

వివిధ టెండర్ల ద్వారా గండి క్షేత్రానికి రూ.రెండు లక్షల 30 వేలు ఆదాయం వచ్చినట్లు దేవస్థానం సహాయ కమిషనర్ జె.వెంకట సుబ్బయ్య తెలిపారు. గురువారం నిర్వహించిన టెండర్లలో వివాహాలు, శుభకార్యాల డెకరేషన్లు సప్లయర్ సామాన్లు ఏర్పాటు చేసుకున్న హక్కును వేంపల్లెకు చెందిన ఎం.సురేష్‌బాబు ఏడాదికి రూ.2,30,000కు దక్కించుకున్నారు. పాదరక్షలు భద్ర పరచుకొను హక్కు, నిరుపయోగ వస్తువులు వేలం పాటకు ఎవరూ రాలేదు. కార్యక్రమంలో తనిఖీదారులు శివయ్య, ఆలయ చైర్మన్ కావలి కృష్ణతేజ, మాజీ చైర్మన్ కల్లూరు వెంకటస్వామి, దేవస్థానం ప్రధాన అర్చకులు కేసరి స్వామి, సూపరింటెండెంట్ కె సుభాష్, ఆలయ సిబ్బంది, ఇడుపులపాయ ఆర్కేవ్యాలీ పోలీసులు పాల్గొన్నారు.

పులివెందుల మున్సిపాలిటీ వైసిపి ఇన్‌ఛార్జిగా 'చవ్వా'

ప్రజాశక్తి - పులివెందుల రూరల్ : పులివెందుల మున్సిపాలిటీ వైసిపి ఇన్‌ఛార్జిగా చవ్వా దుష్యంత్‌రెడ్డిని నియమిస్తూ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది. కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి జిల్లా వ్యాప్తంగా బిజీగా ఉండ డంతో ఆయనకు చేదోడుగా వాదోడుగా ప్రజల సమస్యలను తెలుసుకొని వారి సమస్యలను పరిష్కరించేలా ప్రత్యా మ్నా యంగా దుష్యం త్‌రెడ్డిని వైసిపి అధినేత నియ మించినట్లు తెలుస్తోంది. ఆయనకు పులివెందుల నియోజ కవర్గంలో మంచి పేరు కూడా ఉండడం, గతంలో ఎన్నికల కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవారు.





ధర్నా చేస్తున్న సిపిఎం మండల నాయకులు

విద్యార్థిని కొట్టిన టీచర్‌ను సస్పెండ్ చేయాలి : సిపిఎం

ప్రజాశక్తి - బ్రహ్మంగారిమఠం

బ్రహ్మంగారిమఠం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏడవ తరగతి విద్యార్థి సుశాంత్‌ను కొట్టిన తెలుగు ఉపాధ్యాయులు నారాయణస్వామిని సస్పెండ్ చేయాలని సిపిఎం మండల శాఖ డిమాండ్ చేసింది. ఉపాధ్యాయుడు ఎలక్ట్రిక్ వైర్‌తో విద్యార్థిని బొబ్బలు వచ్చేలా కొట్టడాన్ని నిరసిస్తూ గురువారం స్కూల్ ఎదుట సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్ప్రవర్తన నేర్పాల్సిన ఉపాధ్యాయులే ఇలా రక్తం వచ్చేలా కొట్టడం బాధాకరమన్నారు. దండించడంలో రక్తం వచ్చేలా కొట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. గురువారం ఉదయం సుశాంత్ అనే విద్యార్థి బయట తిరుగుతున్నాడని కొట్టడం బాధాకరమన్నారు. నారాయణస్వామిని సస్పెండ్ చేయాలని, లేనిపక్షంలో ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు సోమిరెడ్డిపల్లి అరవింద్, దేవ పాల్గొన్నారు.

రైతు సమస్యలను పట్టించుకునే నాథుడేలేరా..!

ప్రజాశక్తి - చాపాడు

జిల్లాలో రెక్కాడితేకానీ డొక్కాడని రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకునే నాథుడే లేరా అని వైసిపి రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు సంబటూరు ప్రసాద్‌రెడ్డి ప్రశ్నించారు. గురువారం చాపాడులో ఆయన మాట్లాడుతూ వరుణ దేవుడు కరుణించినప్పటికీ సబ్సిడీ (రాయితీ) బుడ్డశనగ, వేరుశనగలతోపాటు డిఎపి, యూరియా కోసం రైతులు ఎదురు చూస్తు న్నారన్నారు. పంట బీమా 60 రోజుల నుండి పత్రిక ప్రకటనలు తప్ప, రైతులకు ఇంతవరకు కనీసం ఏ రైతుకు ఏ పంటకైనా ఎంత మొత్తంలో అయిన అకౌంట్లో జమ చేశారా అన్నారు. ఉల్లి పంట మంచి దిగుబడి వచ్చినప్పటికీ 40 రోజుల నుండి రైతులు కన్నీటిపాలయ్యారని తెలిపారు. రైతులు తమ పంటను పొలాల్లో, వాగులకు వదిలేసినప్పటికీ చలనం లేదన్నారు. ప్రభుత్వం మాత్రం పూటకు ఒక మాట మారుస్తోందన్నారు. అరటి, వరి, టమోటా మొదలగు పంటల పరిస్థితి గిట్టుబాటు ధరలేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారన్నారు. ఆయా సమస్యలపై గత వారం కలెక్టర్‌ను పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి, వైసిపి జిల్లా అధ్య క్షులు పి.రవీంద్రనాథ్ రెడ్డి రైతులతో కలిసి వారి బాధలను విన్న వించారన్నారు. ఇప్పటికీ స్పందన లేదన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి రైతులకు న్యాయం ఆయన కోరారు.



సంబటూరు ప్రసాద్‌రెడ్డి



సురక్ష యాప్ గురించి వివరిస్తున్న సిఐ చెన్నారెడ్డి

సురక్ష యాప్‌తో నకిలీ మద్యాన్ని గుర్తించవచ్చు

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పులివెందుల ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఉన్న 19 వైన్ షాపులు, బార్ లైసెన్సీ దారులకు, నౌకరు నామాదారులకు గురువారం సీఐ చెన్నారెడ్డి ఎక్సైజ్ కార్యాలయంలో సురక్ష యాప్ గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్సైజ్ సురక్ష యాప్‌ను డౌన్లోడ్ చేయించి ఆ యాప్ ఏ విధంగా పనిచేస్తుందో వారికి పూర్తిగా అవగాహన కల్పించారు. ప్రతి వైన్ షాపునకు వెళ్లి సురక్ష యాప్ ద్వారా క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి అమ్మేలా వారికి చూపించారు. షాపు వద్ద మద్యం ప్రియులకు కూడా సురక్ష యాప్‌ను డౌన్లోడ్ చేయించి అది ఎలా పని చేస్తుందో వివరించారు. వివరాలకు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ చెన్నారెడ్డిని సంప్రదించాలని సూచించారు. 98666 09927, 94409 02603 సంప్రదించవచ్చునన్నారు.



అధికారితో ఫోన్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ పిఆర్

రైతులకు న్యాయం చేయాలి

జమ్మలమడుగు : కొండాపురం, పెద్దముడియం, మైలవరం, జమ్మలమడుగు మండ లాల రైతులకు న్యాయం చేయాలని వైసిపి ఎమ్మెల్సీ పి.రామసుబ్బారెడ్డి కోరారు. స్థానిక పార్టీ కార్యాలయంలో పలువురు రైతులు గురువారం ఆయనను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ సంబంధిత అధికారితో ఫోన్ ద్వారా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఏపీఎస్ఎస్‌డిసి సంస్థ ఆర్‌బికెల ద్వారా రాయితీతో శనగ విత్తనాలు సరఫరా చేసేవారన్నారు. ఈ ఏడాది ఇంకా సరఫరా చేయలేదన్నారు. జిల్లాలో ఉన్న ప్రాసెసింగ్ చేసేవారిని అడిగితే.. 2024లో ఆ సంస్థ వారు సరఫరా చేశారన్నారు. వాటికే అమౌంట్ ఇంతవరకు పడలేదన్నారు. ఇంకా తాము సరఫరా చేయ లేమని చెబు తున్నా రన్నారు. సేద్యాలు చేసి పిండి, చెక్క విత్తి, విత్త నానికి సిద్ధంగా ఉన్నారని, భూమిలో పదును శాతం బాగా ఉంద న్నారు. పదును దాటిన తర్వాత ఇస్తే ఏం ఉప యోగమని ఆయన పేర్కొన్నారు.